క్లుప్తంగా

ఘనంగా నాగాలమ్మ జాతర

చిత్తూరు రూరల్: ఆడినెలను పురస్కరించుని చిత్తూరు నగరం సంతపేటలో నాగాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. వేకువజా మున ఆలయ ఆవరణలో నాగాలమ్మ శిర స్సును ప్రతిష్టించి అంబలి పోశారు. మూలస్థా నంలో అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అమ్మవారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో క్యూ కట్టారు. అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆడి శుక్రవారం పూజలు



నాగాలమ్మ వద్ద పూజలు చేస్తున్న మహిళలు

గుడిపాల: ఆడినెల సందర్భంగా మొదటి శుక్ర వారం మహిళలు ఘనంగా నాగాలమ్మకు పూజలు నిర్వహించారు. మండలంలోని వసం తాపురం, బసవాపల్లె, గుడిపాల, పాపసము ద్రం, బొమ్మసముద్రం గ్రామాల్లోని మహిళలం దరూ నాగాలమ్మ పుట్టకు పూజలను చేశారు. నాగాలమ్మ వద్ద కొంతమంది మహిళలు చీర లను కప్పారు. మరొకొంత మంది అభిషేకాలు నిర్వహించారు.

రేపు శాస్త్రీయ సంగీత శిక్షణ

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని రెవెన్యూ భవనంలో ఆదివారం ప్రజాహిత సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా శాస్త్రీయ సంగీత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధ్య క్షులు రాజరత్నం రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు శిక్షణ జరుగుతుంద న్నారు. ఆసక్తిగల పిల్లలు 9908274927కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

బట్టీల వద్ద పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు



యాదమరి: మండలంలోని పలు గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంద్రధనుస్సును సంతగేటు ప్రభుత్వాస్పత్రి వైద్యులు తనిఖీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్ర వారం వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంద్ర ధనుస్సు సర్వేలో భాగంగా ఇటుక బట్టీల వద్ద ఉన్న పిల్లలను గుర్తించి వారికి వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. కార్యక్రమంలో వైద్యులు సురేఖ, సీహెచ్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష

తవణంపల్లె: మండల కేంద్రంలోని ధర్మరాజుల గుడి ఆవరణలో శనివారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ సభ నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్, తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామ సభలో లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామన్నారు.

వరసిద్ధుని సేవలో ఐటీ డైరెక్టర్

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని తెలుగు రాష్ట్రాల ఇన్‌కమ్ ట్యాక్స్ అడిషన్ డైరెక్టర్ రాఘవేంద్ర దర్శించు కున్నారు. శుక్రవారం ఆయన కుటుంబ సమే తంగా విచ్చేయగా ఆలయ ఏఈఓ ఎస్వీ కృష్ణా రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అం దించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

దోమల నివారణకు ఫాగింగ్

తవణంపల్లె: మండలంలోని అరగొండ మేజర్ పంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. సర్పంచ్ మల్లుదొరై ఆధ్వర్యంలో అరగొండ, పైమాఘం పంచాయతీ కార్యద ర్శులు చైతన్య, మహేష్ తమ సిబ్బందితో కలిసి గురువారం గామాల్లోని అన్ని వీధుల్లో ఫాగింగ్ చేయించారు.

పన్నులు చెల్లించాలి

చిత్తూరు రూరల్: వాహనాలకు సకాలంలో పన్నులు చెల్లించాలని, లేనిపక్షంలో జరిమానా తప్పదని ఎంవీఐలు రాజేశ్వరరావు, వాసుదేవ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తూరు నగరంలోని కట్టమంచి, మురకం బట్టు, మంగసముద్రం తదితర ప్రాంతాల్లో శుక్రవారం పన్ను వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేప ట్టారు. లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రికార్డులను పరిశీలించారు. పన్ను కట్టని వాహ నాలనుంచి పన్నులు కట్టించారు. వారు మాట్లా డుతూ ఇకపై కచ్చితంగా పన్నులు నిర్ణీత సమ యంలో చెల్లించాలని స్పష్టం చేశారు. వాహ నాల నుంచి పన్ను కట్టించేందుకు ప్రతి మూడు నెలలకోసారి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు వివరించారు.



లారీ యజమానులతో మాట్లాడుతున్న ఎంవీఐలు

నాడు

నాలుగేళ్ల కిందట టీడీపీ హయాంలో ఏ పని కావాలన్నా మండల కార్యాలయానికి పరుగులు తీయాల్సిందే. పంచాయతీలో ఎలాంటి సేవలు అందేవి కావు. దీంతో పనులన్నీ మానుకుని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఆ తరువాత అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి లంచాలు ఇస్తే కానీ ఏపనీ అయ్యేది కాదు. ఇక రుణాలు, ప్రభుత్వ పథకాలు ఏవైనా కావాలంటే జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాలి. దీంతో కేవలం టీడీపీ వాళ్లకు మాత్రమే అందించేవి. జన్మభూమి కమిటీల సభ్యులకు చేతులు తడిపితే కానీ సామాన్యులకు రేషన్‌కార్డులు, ఇంటి పట్టాలు వం టివి అందేవి కాదు.

నేడు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పాలనలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలే లేవు. లంచాలు ఇచ్చే పరి స్థితే లేదు. పారదర్శకమైన సం క్షేమ పాలన అమల్లోకి వచ్చింది. అందుకోసం సచి వాలయ వ్యవస్థ ఆవిర్భవించింది. గ్రామాల్లోనే ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులోకి వచ్చారు. ప్రభుత్వ సేవలన్నీ గంటల్లో అందుతున్నాయి. ప్రజలు పనులు మానుకుని మండల కేంద్రానికి పరుగులు తీయాల్సిన అవసరమే లేకుండా పోయింది. రూపాయి ఖర్చు లేకుండా అన్నిరకాల సేవలను ప్రభుత్వం శిబిరాలు నిర్వహించి మరీ అం దిస్తోంది.

సచివాలయం.. మన ఊరి సేవాలయం

- పరిపాలన వ్యవస్థలో ఒక విప్లవం
- గాంధీ కలలుగన్న గ్రామస్వరాజం సాకారం
- ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు

పథకం	లబ్ధిదారులు
అమ్మ ఒడి	5846
వైఎస్సార్ చేయూత	4268
వైఎస్సార్ ఆసరా	10803
వైఎస్సార్‌ంవడ్డీ	10803
జగనన్న వసతిదీవెన	1718
జగనన్న విద్యాదీవెన	1148
వైఎస్సార్ రైతు భరోసా	8806
వైఎస్సార్ పెన్షన్ కానుక	11578
వైఎస్సార్ వాహనమిత్ర	203
జగనన్న చేదోడు	310
జగనన్నతోడు	795
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	903



పాలేరు గ్రామ సచివాలయం

బంగారుపాళెం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదల సంక్షే మానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అందుకోసం గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం వైపు అడుగు లేసింది. లక్షల కోట్లు వెచ్చించి సచివాలయ వ్యవ స్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎలాంటి ప్రభుత్వ సేవలైనా ఊరు దాటకుండా అందించే ఏర్పాట్లు చేసింది. మండల కేంద్రాలకు వెళ్లే అవ సరం లేకుండా మార్పులు తీసుకొచ్చింది. మం డలంలో వందశాతం ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది గ్రామ సచివాలయ వ్యవస్థ గొప్పతనమేనని చెప్పాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే చేరుతున్నాయి.

మండలంలో 27 గ్రామ సచివాలయాలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచి వాలయ వ్యవస్థను 2019 అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రారంభిం చారు. మండలంలో 41 గ్రామ పంచాయతీలుంటే, 80 వేల మంది జనాభా ఉన్నారు. వీరందరికీ సేవలు అందించేందుకు 27 గ్రామ సచివాలయా లను ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచే 25 వేల కుటుంబాలు సేవలు పొందుతున్నాయి. గ్రామ సచి వాలయాల్లో 1బీ, అడంగల్, ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు నమోదు, టైటిల్ డీడ్, రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్ సర్టిఫికెట్ కాపీ, విద్యుత్ కనెక్షన్ కేటగిరి మార్పు, ఇంటి స్థలం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు, అన్ని రకాల పింఛన్లు, వైఎస్సార్ చేయూత, ఆసరా, కాపు నేస్తం, వైఎస్సార్ బీమా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతిదీవెన, జగనన్నతోడు, వాహన మిత్ర ప్రయోజనం లాంటి 545 రకాల ప్రభుత్వ సేవలు ఒకేచోట అందుతున్నాయి. ఇవన్నీ నిర్ణీత వ్యవధిలో 15 నిముషాల నుంచి 72 గంటల వ్యవధిలో పూర్తి సమాచారంతో మంజూరు చేస్తున్నారు.

మండల సచివాలయ వ్యవస్థ వివరాలు

గ్రామ సచివాలయాలు	-	27
గ్రామ పంచాయతీలు	-	41
వలంటీర్ల సంఖ్య	-	373
గ్రామ సచివాలయ సిబ్బంది	-	237
సచివాలయాల్లో అందిస్తున్న సేవల సంఖ్య	-	545

ఇంటివద్దకే సేవలు



గతంలో ఏ చిన్న పనికైనా మండల కేంద్రానికి పరుగులు తీసేవాళ్లం. ఒక పని కోసం ఇంటికాడ అన్ని పనులు మానుకుని తిరిగేవాళ్లం. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఇంటి స్థలం, రేషన్‌కార్డు, పింఛన్, ప్రభుత్వ సేవలకు సంబంధించిన పత్రాలు ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుం డా మా గ్రామంలోనే అన్ని రకాల సేవలు పొం దుతున్నాం.

– నారాయణస్వామి, నేతాజీ నగర్

ఎంతో ఉపయోగం



గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ప్రయోజనకరం గా ఉంది. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సత్వర సేవలు అంది స్తున్నారు. జవాబుదారీగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా, తక్షణం స్పందిస్తూ..అన్ని పనులు చేస్తున్నారు. ఇలాం టి వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

– నవీన్, మొగిలివెంకటగిరి



సచివాలయంలో సేవలందిస్తున్న సిబ్బంది

రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాల పంపిణీ

ఐరాల: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్త కాల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎంఈ ఓలు రుషీంద్రబాబు, దామోదర్‌నాయుడు తెలి పారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నుంచి సెమి స్టర్-2 పాఠ్యపుస్తకాల పంపిణీని శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభమైన రోజే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యాకానుక (జేవీకే) కిట్లను అందజేశామన్నారు. 1 నుంచి 9 తరగతుల విద్యా ర్థులకు అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే సెమిస్ట ర్-2కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మూడు నెలల ముందే పాఠశాలలకు చేర్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. 8600 పాఠ్యపుస్తకాలను ఎం డీయూ వాహనాల ద్వారా పాఠశాలలకు సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డేటా ఆపరేటర్ సురేష్, సీఆర్పీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటివద్దకే వైద్య సేవలు





ఐరాల: సేవలందిస్తున్న వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, గుడిపాల: పరిసరాలు తనిఖీ చేస్తున్న అధికారులు

ఐరాల: గ్రామీణులకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యసేవలు ఇంటి దగ్గరే అందు తున్నాయని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీ ణ్‌కుమార్ అన్నారు. మండలంలోని సవటపల్లెలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిం చారు. 104 వైద్య శిబిరంలో వైద్యాధికారి 75 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారు లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు, వర్షాల కారణంగా వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసి స్టెంట్ సుధాకర్, పీహెచ్ఎన్ జీవకళ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

డ్రై డేను తప్పనిసరిగా పాటించాలి

గుడిపాల: ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని జిల్లా అసిస్టెంట్ మలే రియా ఆఫీసర్ రామచంద్రారెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ పీరుసాబ్ సూచించారు. స్థానిక పీహెచ్‌సీని శుక్రవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డు లను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్య దర్శులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఫీవర్ సర్వేపై తగు సూచనలు వారికి తెలియజేశారు. గ్రామాల్లో పారిశుధ్య లోపం ఉన్నట్లయితే తగిన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. అనంతరం బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తుమ్మలవా రిపల్లె దళితవాడను సందర్శించి ఇంటింటికీ వెళ్లి కాలువలు, ఇంకుడు గుంతలను చూసి తగిన సూచనలను తెలియజేశారు. కార్యక్రమంలో మం డల వైద్యాధికారి హరి, సూపర్‌వైజర్ హేమలత, ఎంపీహెచ్ఏ చంద్రశేఖర్, మనోహర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చందాలతో కొత్త బోరు మోటారు



బోరు మోటారు కోసం చందాలు వేసుకున్న ఉపాధ్యాయులు



బోరు మోటార్ ఆన్ చేస్తున్న ప్రిన్సిపల్ లలిత

యాదమరి: మండలంలోని కాశిరాళ్ల ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఉపాధ్యాయుల చందాలతో కొత్త బోరు మోటారు ఏర్పాటు చేశారు. దీన్ని ప్రిన్సిపల్ లలిత శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల బోరు మోటారు మరమ్మతులకు గురి కావడంతో ప్రిన్సి పాల్ లలిత సొంత నిధులు వెచ్చించి రూ.500తో ట్యాంకర్ తెప్పి స్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు కొత్త మోటారుకు అవసరమైన రూ.60వేలు చందాలు వేసి అందిం చారు. దీంతో పాఠశాల ఆవరణలో ఉన్న తాగునీటి బోరుకు నూతన బోరు మోటారు ఏర్పాటు చేశారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం





అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అధికారులు, మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే, మేయర్ అముద

చిత్తూరు అర్బన్/ చిత్తూరు రూరల్: రాష్ట్రంలో ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం గా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులు అన్నారు. నగరంలోని టెలిఫోన్ కాలనీలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందిం చడంలో భాగంగా అందరికీ అందుబాటులో ఉం డేలా పట్టణ ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. నగరపాలక పరిధిలో 31, 32వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రాంనగర్ కాలనీలో, వినాయక స్వామి గుడి వద్ద నిర్మించిన సిమెంట్ రోడ్డులను, 31వ వార్డు పరిధిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, డీఎంహెచ్ఓ ప్రభావతి దేవి, చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పూర్ణచంద్రరావు, సయ్యద్ సర్దార్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యు లు, ఎంఈ వెంకట ప్రసాద్, ఎంహెచ్ఓ డా.లోకేష్, నగరపాలక, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ముందుగా గురిస్తే నివారణ సాధ్యం

క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే నివారణ సాధ్య మని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. పీసీ ఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయిమాత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబి రాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమారెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు క్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ శిబిరానికి 122 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు జగదీష్‌బాబు, సభ్యులు హేమంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచితంగా సర్టిఫికెట్లు

జగనన్న సురక్ష పథకం కింద లక్షలాది మందికి ఉచి తంగా సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరంలోని 9వ డివిజన్‌లో శుక్రవారం మేయర్ అముదతో కలిసి జగనన్న సురక్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మిరెడ్డి, చిత్తూరు తహసీల్దార్ మురళీమోహన్, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, వైఎస్సార్‌సీపీ కార్య కర్త జగన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు



సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

బంగారుపాళెం: మండలంలోని గుండ్లకట్టమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు బేరినాథ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపా ధ్యాయుల్లో నలుగురు పదోన్నతిపై, మరో ఐదుగురు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లారు. సహోపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులతోపాటు పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల రిలే నిరసన

పూతలపట్టు/తవణంపల్లె: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కారం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాల యాల ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. కార్యక్రమా ల్లో వీఆర్‌ఏల సంఘం మండలాల అధ్యక్షులు దేవా, భాస్కర్‌తోపాటు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం దొడ్డిపల్లిలోని శ్రీ సప్తకనికలమ్మ ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమక్షంలో చైర్మన్‌గా డి.కుమారవేలు సభ్యులు మాధవన్, రుద్రమూర్తి, భారతి, హంస, శ్రీనివాసులు, లీలావతి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే నూతన పాలకమండలికి సూచించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పను లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీ మణి సత్యవతి, కార్పొరేటర్ సునీత, నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ



పూతలపట్టు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్ర వారం ఎస్‌ఐగా సురేష్ బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండ లంలో గంజాయి రవాణాను అరికడతామని చెప్పారు. మండలంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తామని పేర్కొన్నారు.

పక్కా ఇంటింటి సర్వే చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్

గుడిపాల: ఓటర్ నమోదు కోసం ఇంటింటా సర్వేను బీఎల్‌వోలు పక్కాగా డోర్ టు డోర్ వెళ్లి నిర్వహించాలని తహసీల్దార్ బాబూరాజేంద్రప్ర సాద్ అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం బీఎల్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం రాజకీయ పార్టీ నేత లతో ఆయన సమావేశమయ్యారు. గ్రామాల్లో బీఎ ల్‌వోలతో వెళ్లి ఓటర్ నమోదు ప్రక్రియకు సహకరిం చాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, డీటీలు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి వినతి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎస్ జవహర్ రెడ్డిని కోరినట్లు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వినాయకం తెలిపారు. శుక్రవారం వెలగ పూడిలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందించారు.

పేదల ఇంట సంక్షేమ పథకాల పంట

- ఎమ్మెల్యే ఎంఎస్ బాబు
- 35 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



మొగిలి వెంకటగిరిలో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

బంగారుపాళెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో పేద లకు పథకాల పంట పండుతోందని పూత లపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మం డలంలోని పాలేరు గ్రామ సచివాలయం పరిధిలోని మొగిలి వెంకటగిరి, దళితవాడ, నేతాజీనగర్, శేషాపురం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసు కునేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు మొగిలివెంక టగిరిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తులసీ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ప్రభు త్వం ఒక్కొక్క కుటుంబానికి ఎంత మేరకు లబ్ధి చేకూర్చిందో వివరించారు. అనంతరం మొగి లివెంకటగిరి పంచాయతీలో 17, తగ్గువారిపల్లె పంచాయతీకి సంబంధించి 18 ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ సచివా లయంలో అధికారులు, వలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామ చంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, మొగిలివెంక టగిరి సర్పంచ్ దీప్తిరెడ్డి, పాలేరు సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శులు శరత్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, దొరస్వామి, ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోవిందన్ పాల్గొన్నారు.

చైర్మన్ పదవి మాకే ఇవ్వండి

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ చైర్మన్ పదవి అవ కాశం కల్పించాలని చినకాంపల్లెకు చెందిన ఉబ యదారులు చిన్నారెడ్డి (జయచంద్రా రెడ్డి) పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం సాయం త్రం చినకాంపల్లెకు చెందిన నెమలి వాహన ఉభయదారులు చిన్నారెడ్డి, కాణిపాకం సర్పం చ్ శాంతిసాగర్ రెడ్డి, ఉభయదారులు చిత్తూ రులోని కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.